Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 98 | Sunday 16.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 98 | ఆదివారం 16. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4



ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే...

# నా అభిమతం

## రెట్టింపుగా పనిచేస్తా... సహకారం ఇవ్వండి

## ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి

పశ్చిమగోదావరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. '47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్ళాను. 41 ఏళు ్లగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి వరకు ఎంత పనిచేశానో, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాను' అని చంద్రబాబు తెలిపారు. అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని నందిని అనే మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. 'నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చారు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది" అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీతంగా అపపులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు.

**స్వచ్ఛాంధ్ర ఉద్యమం... :**

మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు,

మిగతా 2 లో

ఆరేళ్లు అయింది..

మాకు ఇంకా...


## న్యాయం జరగలేదు

: సునీత

పులివెందులలో వివేకా సమాధి వద్ద నివాళి అర్పించిన సునీత

హత్య కేసు నిందితుల మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సునీత

న్యాయం జరిగేంతవరకు పోరాడుతూనే ఉంటానని వ్యాఖ్య



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తన తండ్రి వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె సునీత నివాళి అర్పించారు. పులివెందులలోని

మిగతా 2 లో

ఇంత నీచంగా

మాట్లాడే సీఎంను...

## నేను చూడలేదు

: హరీశ్‌రావు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** గవర్నర్ ప్రసంగా నికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు

మిగతా 2 లో

పవన్‌కు సిద్ధాంతాలు లేవు.. ఊసరవెల్లిలా...

# మారుతున్నారు

: అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జన సేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవ న్ కల్యాణ్‌కు ఏ మాత్రం సిద్ధాంతాలు లేవని, ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో ఎవరికీ అర్థం కాదని , చివరికి ఆయ నకు కూడా అర్థం కాదేమోనని వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. సమయనుకూలంగా ఊసరవెల్లిలా మారుతూ మభ్యపెడు తున్నాదని విమర్శించారు. వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిన్నటి జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగం తీరుపై

మిగతా 2 లో



హిందీ తప్పనిసరి అని అందులో...

# ఎక్కడా చెప్పలేదు

నిన్న జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం

సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు

మిగతా 2 లో

పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల...

# ప్రజల్లో మార్పు రావాలి..!

- మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం.. నారా లోకేష
- ప్రజల్లో చైతన్యం కోసం.. - మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం
- మంగళగిరిలోని ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్..
- పార్క్ లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి -పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి,

మంగళగిరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పారిశుద్ధ్యం, పరిసరా ల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి

మిగతా 2 లో



నా ప్రాణం ఉన్నంత వరకు..

# జనసేనోనే ఉంటా..

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి పవన్ కల్యాణ్, జనసేన పార్టీ విషయంలో ఫుల్ క్లారిటీతో ఉన్నారు. తనకు పార్టీలో పదవులు అక్కర్లేదని, పవన్ సోపతి ఉంటే చాలు అంటున్నారు. శుక్రవారం జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో బాలినేని మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. ఒకానొక దశ లో కంటతడి పెట్టుకున్నారు. వైఎస్ జగన్ అకృత్యా లను బయటపెట్టారు. పవన్

మిగతా 2 లో



# సంపాదకీయం

## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

## 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడీపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారీఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వినియోగదారులు డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడే పరిస్థితి వస్తోంది. ఇదే మాంద్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. ట్రంప్ మాత్రం దాని దిశగా ఎలాంటి కామెంట్లు చేయట్లేదు. పైగా, 2025లో ఆర్థిక మాంద్యం వస్తుందా అని ట్రంప్‌ను అడిగితే మండిపడుతున్నారు. 'ఇలాంటి విషయాలను అంచనా వేయడం అసహ్యం అనీ? ఇది పరివర్తన కాలం గనుక? యునైటెడ్ స్టేట్స్‌కు డబ్బును తిరిగి తీసుకొచ్చే క్రమంలో? కాస్త సమయం పడుతుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన స్థితిలో ఉందని, కానీ రుణ వ్యయాలను తగ్గించుకునేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. మరోవైపు, మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని వైట్ హౌస్ అధికార వర్గాలు చెబుతున్నాయి. మాంద్యం భయాలు అవసరం లేదనీ? ట్రంప్ వేస్తున్న సుంకాల విషయంలో కూడా అస్పష్టత త్వరలో తొలగిపోతుందని అంటున్నారు. ఈ పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఉన్న ఒకే ఒక్క హోప్? ఫెడరల్ రిజర్వ్, వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయం మాత్రమే. అందుకే, దాని కోసం పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరీ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి...

అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు.

**ప్లాస్టిక్ ప్రమాదకరం... :**

'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు..వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం.. పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కాగా.. స్వచ్ఛ దివస్‌లో పాల్గొనేందుకు ఈరోజు (శనివారం) ఉదయం తణుకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు, పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అశ్మి, తణుకు యంయల్ఏ ఆరుమిల్లి రాధాకృష్ణ, యంయల్ఏలు పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, శాసనమండలి మాజీ విప్ అంగర రామ్మోహన్.. సీఎంకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఆపై తణుకు జెడ్పీ బాలుర హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకున్న సీఎం.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిభిషన్‌ను తిలకించారు. పర్యావరణాన్ని హితం చేసే డిస్పోజబుల్ వస్తువుల ప్రదర్శనను కూడా తిలకించారు సీఎం. అలాగే ప్రజావేదికపై నుంచి స్వచ్ఛాంధ్రపై విద్యార్థినల గీతాలాపన అందరినీ ఆకట్టుకుంది. అలాగే రాష్ట్రంలో ఉత్తమ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించిన పలువురిని సీఎం సత్కరించి, మెమొంటోలు బహుకరించారు.

# పవన్‌కు సిద్ధాంతాలు లేవు..



విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రజానికానికి అండగా నిలబడుతామని హామీ ఇచ్చిన పవన్ గద్దె నెక్కిన తరువాత ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**టీడీపీ కోసమే జనసేన ఆవిర్భావం..**

నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టింది జనసేన పార్టీ అని పవన్ అంగీకరించడం సముచితంగా ఉందన్నారు. టీడీపీని నిలబెట్టేందుకే జనసేన రాజకీయ పార్టీ పుట్టిందని అన్నారు. వైసీపీ మొదటి నుంచి కూడా చెబుతున్నది ఇదేనని స్పష్టం చేశారు. జనసేనను బీ టీం పార్టీగా చంద్రబాబు వదిలారని విమర్శించారు. చంద్రబాబు కుట్రలో భాగమే కాపులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి టీడీపీకి ఓట్లు మళ్లీంచేందుకు జనసేన పార్టీ ఏర్పాటని ఆరోపించారు. ఆ పార్టీని పరోక్షంగా నడుపుతున్నది చంద్రబాబేనని విమర్శించారు. గత ఎన్నికల్లో 175 సీట్లకు బదులు కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీచేసి గెలిచిన జనసేనకు వందశాతం స్ట్రైక్‌రేట్ వచ్చిందని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు టీడీపీ, వైసీపీ నుంచి టికెట్లు రాకపోవడంతో జనసేనలో చేరి గెలుపొందారని తెలిపారు. వందశాతం జనసేనకు చెందిన నాయకులెవ్వరూ కూడా గెలువలేదని విమర్శించారు. కూటమి ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. రాజకీయంలోకి వచ్చి ఆరోగ్యం చెడగొట్టుకున్నానని చెప్పుకోవడం విచిత్రంగా ఉందని తెలిపారు. కుటుంబ రాజకీయాలు సరికాదని పేర్కొన్న పవన్ కల్యాణ్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎందుకు అవకాశమిచ్చారని ప్రశ్నించారు. గద్దె నెక్కి ఏం సాధించారని ఆరోపించారు.

# నా ప్రాణం ఉన్నంత వరకు..



మంచి తనం గురించి కూడా చెప్పుకొచ్చారు. తన ప్రాణం ఉన్నంత వరకు జనసేన పార్టీలోనే ఉంటానని సపథం చేశారు. పవన్ కుటుంబాన్ని దారుణంగా తిట్టిన పోసాని కృష్ణ మురళిపై కూడా ఫైర్ అయ్యారు. పోసానిని అరెస్ట్ చేయడానికి కూటమి ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. అదే తానైతే అధికారంలోకి వచ్చిన వెంటనే పోసానిని లాఠీతో కొట్టించి లోపల పడేయించేవాడినని అన్నారు.

**దాని కోసమే జనసేన చేరిన బాలినేని.. :**

పవన్ కల్యాణ్‌పై బాలినేని శ్రీనివాస రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. పవన్ కల్యాణ్ స్వశక్తితో ఎదిగిన నాయకుడి అన్నారు. ప్రతి పక్షంలో ఉన్నపుడు పవన్ తనను తిట్టలేదని అన్నారు. పైగా మంచి మంచివాడంటూ పొగిడారని చెప్పారు. ఆ రోజే జనసేనలో చేరకపోవటం తన దౌర్భాగ్యమని బాధపడ్డారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. ' పవన్‌ను కలిసినపుడు నేను కూటమిని విడగొడతానని కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు ప్రచారం చేశాయి. నా వల్ల ఆయనకు చెడ్డ పేరు రాకూడదు. పదవి ఆశించి జనసేనలో చేరలేదు. పవన్ ఇంకా ఎదగాలన్నదే నా ధ్యేయం. ఆయనతో సినిమా తీయాలని ఉంది. నా ప్రాణం ఉన్నంత వరకు జనసేనలోనే ఉంటా.. పవన్ కల్యాణ్‌తోనే ఉంటా. పవన్ కల్యాణ్ గురించి జగన్ మాట్లాడుతూ కౌన్సిలర్‌కు ఎక్కువ అన్నారు. అయ్యా జగన్ నువ్వు మీ నాన్న దయతో ముఖ్యమంత్రి అయ్యావు. మళ్లీ అవ్వ చూద్దాం' అంటూ సవాల్ చేశారు. పవన్ తనతో సినిమా చేయాలన్న కండీషన్‌తోనే పార్టీలో చేరారన్న టాక్ బాగా నడుస్తోంది.

**అమ్మవారి సాక్షిగా జగన్ గురించి పచ్చి నిజాలు.. :**

పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా.. అంటూ జగన్ తనను పెట్టిన ఇబ్బందులను బయటపెట్టారు. జగన్ తన ఆస్తులను కాజేశారంటూ కంటతడి పెట్టుకున్నారు. ఆ ఉక్రోషం, బాధ తనకు, తన కుటుంబానికి మాత్రమే తెలుసంటూ బాధపడ్డారు. తనకు జరిగిన అన్యాయం గురించి ఒక్క రోజులో చెబితే సరిపోదని అన్నారు. తన మీద, గత ప్రభుత్వ ఎమ్మెల్యేల మీద విచారణ వేయాలని, ఎవరు తప్పు చేశారో తెలుస్తుందని సవాల్ చేశారు. కోట్ల రూపాయలు ఎవరు సంపాదించారో తేలుతుందన్నారు. తనకు వైఎస్సార్ అంటే ఇష్టమని, రాజకీయ భిక్ష పెట్టింది కూడా ఆయనేనని అన్నారు. తన పదవి నాలుగేళ్లు ఉండగానే దాన్నివదిలేసి జగన్ వెంట నడిచాని చెప్పారు. వైసీపీ వచ్చాక తనకు మంత్రి పదవి ఇచ్చి వెంటనే తీసేశారని, అయినా కూడా తాను బాధపడలేదని అన్నారు. తనకు జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరగకూడదని, అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపెడతానని స్పష్టం చేశారు.

# ఇంత నీచంగా ...



వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టీనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. Slbc గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

# ఆరేళ్లు అయింది.. మాకు ఇంకా...



వివేకా సమాధి వద్ద నివాళి అర్పించి, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకా హత్య జరిగి ఆరేళ్లయిందని... ఈ కేసులో ఇప్పటికీ తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీబీఐ కోర్టులో ట్రయల్ కూడా ప్రారంభం కాలేదని చెప్పారు. నిందితుల్లో ఒకరు తప్ప అందరూ బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. కేసులో నిందితుల కంటే తమ కుటుంబానికే ఎక్కువ శిక్ష పడుతున్నట్టు అనిపిస్తోందని సునీత చెప్పారు. సాక్షులు వరుసగా చనిపోతుండటంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షుల మరణాలపై తమకు అనుమానం ఉందని అన్నారు. సాక్షులను, నిందితులను కాపాడే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని చెప్పారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మార్చి 14వ తేదీన రాత్రి కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో వివేకా ప్రచారం నిర్వహించారు. అనంతరం పులివెందులలోని ఇంటికి వచ్చారు. మరుసటి రోజు తెల్లారేసరికి తన ఇంట్లో హత్యకు గురై కనిపించారు. వివేకా హత్యకు గురికాగా... తొలుత గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అదే ఏడాది మే 30న జగన్ సీఎంగా ప్రమాణం చేశారు. సీఎం కాకముందు సీబీఐ విచారణ అంటూ కోర్టులో పిటిషన్ వేసిన జగన్... సీఎం అయిన తర్వాత దాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో సునీత సీబీఐ విచారణను కోరారు.

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల...

ప్రచారం నిర్వహిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రం చేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

**పారిశుధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి..**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికుడు ఎం.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15ఏళ్ల నుంచి పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా%%% తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగు పర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలున్నాయా అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు

**స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి**

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతామన్నారు. అందుకు కావాల్సిన చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా



చెత్త వేయరు.. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయమన్నారు. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తామన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయన్నారు. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ. 3కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం. 1గా నిలబెడతామన్నారు. ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరి వాసులకు సొంత నిధులు రూ. 5లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# హిందీ తప్పనిసరి అని అందులో...



వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## తమిళ కవి పద్మభూషణం వైరముత్తు రచనల సాహిత్యంపై .....
## అంతర్జాతీయ సదస్సుకు తమిళశాఖ సహాయ ఆచార్యులు



గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో మార్చి 16,న జరిగే అంతర్జాతీయ సదస్సులో ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ శాఖ సహాయ ఆచార్యులు డా.పి ఎస్ గణేష్ మూర్తి వైరముత్తు జీవితం, రచనలు(%Life and works Vairamuthu Telugu%)అనే అంశంపై వ్యాసం సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమం చెన్నై లీలా ప్యాలస్ లో జరుగు నున్నది. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఈ కార్య క్రమంలో దేశ విదేశాల్లో లోని ప్రముఖులు, పండితులు హాజరవు తున్నారు.

## నూతన వధూవరులను ...
## ఆశీర్వదించిన ఎంపీ దగ్గుమల్ల



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: ఎస్ ఆర్ పురం మండలం టిడిపి జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు కుమారుడు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు గంగమనేని నరేష్ వివాహం ఇటీవల చిత్తూరు ఆర్ ఎల్ కళ్యాణమండపంలో జరిగింది శుక్రవారం రాత్రి చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు ఎస్ఆర్ పురం మండలం క్షీరసముద్ర గ్రామంలో రాజశేఖర్ నాయుడు ఇంటికి చేరుకొని నూతన వధూవరులు నరేష్ దంపతులను ఆశీర్వదించారు అనంతరం రాజశేఖర్ నాయుడు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో గంధమనేనికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్సిరాం 92వ జయంతి




వి.కోట చిత్తూరు ఎక్స్ ప్రెస్ మార్చి 15.: వి.కోట పట్టణం అంబేద్కర్ నగర్ లో జరిగిన కాన్సిరాం జయంతి ఉత్సవాల్లో భాగంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్సిరాం గారికి అంబేద్కర్ నగర్ కాలనీ నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపి ప్రతి ఒక్కరికి లడ్డూలు పంచి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లాఇన్చార్జి శివాజీ గోవింద్ మరియుబహుజన సమాజ్ పార్టీ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు వీకోట కు చెందిన ఎన్. శ్రీనివాసులు మరియు కార్యదర్శి గోపాల్ , తలారి సురేంద్ర అంబేద్కర్ నగర్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ నేత హత్యను....
## ఖండించిన ఎమ్మెల్యే అమర్

### పోలీసుల నిర్లక్ష్యమే హత్యకు కారణం
### కక్షపూరితమైన ఫ్యాక్షన్ రాజకీయాలు తగవు
### బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజ కవర్గం పుంగనూరు మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత రామకృష్ణ హత్య చాలా దారుణమని మాజీ మంత్రి పలమనేర్ శాసనసభ్యులు ఎన్ అమరనాథ రెడ్డి ఖండించారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ, అతని కుమారుడు సురేష్ ను అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మాజీ వాలంటీర్ వెంకటరమణ రాజకీయ కక్షతో శనివారం ఉదయం వేట కొడవలితో దాడి చేయగా వారిరువురూ తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలైన తండ్రి కుమారులను స్థానికులు మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చేరుకుని రామకృష్ణ మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మృతుని కుమారుడు సురేష్ ను మరియు వారి కుటుంబీకులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ వైకాపా నేతలు కక్షపూరిత రాజకీయాలను వీడలేదన్నారు. రామకృష్ణ మృతికి పోలీసుల నిర్లక్ష్య వైఖరే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పని చేసిన పోలీస్ అధికారులు ఇప్పటికీ ఉదాసీనంగా వ్యవహరించడమే ఇలాంటి ఘటనలకు కారణమన్నారు. ప్రశాంతమైన ఈ ప్రాంతాలలో కక్షపూరితమైన ఫ్యాక్షన్ రాజకీయాలు తగదని హితవు పలికారు. ఇలాంటి టనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్లక్ష్య వైఖరి చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకొనేలా ముఖ్యమంత్రికి తెలియజేస్తామని పేర్కొన్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరియు పుంగనూరు, మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐడిపిఎస్ లో .....
## కిండర్ గార్డెన్ జోన్ ను ప్రారంభించిన ప్రొఫెసర్...






కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15:ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో కిండర్ గార్డెన్ యాక్టివిటీ తరగతి గదిని డెన్మార్క్ కు చెందిన ప్రొఫెసర్ శ్రీ పల్లె జెప్స్ సన్, ఐడిపిఎస్ చైర్మన్ బి.ఎం దయానిధి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీ పల్లె జెప్స్ సన్ మాట్లాడుతూ...కుప్పంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో ఉన్న మౌలిక సదుపాయాలు, అధునాతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం డెన్మార్క్ ప్రమాణాలకు సమానంగా ప్రపంచ స్థాయి విద్యను అందించడం శుభ పరిణామం అన్నారు. చిన్నపిల్లలు విద్య, క్రీడల్లోనూ రాణించాలని కోరారు. అనంతరం పాఠశాలలో జరిగిన భారతదేశ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశంలో గల విద్యా ప్రమాణాలను అభినందించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పం చైర్మన్ బి.ఎం దయానిధి, ప్రిన్సిపల్ డాక్టర్ అరుల్ రాజ్, మాలీన్ జస్టేసెన్, ఐ ఆర్ ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో .....
## ఘనంగా "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురుకుప్పంలో నేడు "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (%IQAC%) మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (%NSS%) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ఆవరణలో, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పెంపొందించడానికి మరియు విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంపొందించడానికి నిర్వహించ బడింది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షత వహించడం జరిగినది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు. %IQAC% కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచడం మరియు కళాశాల ఆవరణను ప్లాస్టిక్ రహితంగా మార్చడం మా లక్ష్యం" అని తెలిపారు. %NSS% ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీగారు మాట్లాడుతూ, "విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని కళాశాల ఆవరణను శుభ్రం చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తాము" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో చెత్తను తొలగించారు, మొక్కలు నాటారు మరియు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలియజేశారు. చివరగా కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీగా భారతం మిట్ట సర్కిల్ వరకు వెళ్లి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర గురించి నినాదాలు మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి.ప్రభాకర్ రావు, డాక్టర్ ఎల్ఎండి భక్షు ,ఇతర అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 90ఎం.ఎల్ బ్యాచ్ మీ ఆటలు ఇక సాగవు..
### ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: 90 ఎం.ఎల్ బ్యాచ్ ఇకపై మీ ఆటలు సాగవు అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఘాటుగా హెచ్చరించారు. శనివారం పెనుమూరు మండలంలో గ్రీవెన్స్ సెల్ లో కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు. అలాగే ప్రజాసమస్యల పై అర్జీలు వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెల్యే థామస్ మోనార్కుడు అని కొందరు పత్రికలో రాశారు. రేయ్ నేను అయ్యా అని సలాం కొట్టడానికి రాలేదు ప్రజల అభివృద్ధి కోసం వచ్చా..అవును నేను మోనార్కుడు నే నా స్టైలే వేరు నేను మంచి పని చేయడానికి వచ్చాను నన్ను రెచ్చగొట్టావంటే వేరే అసభ్య పదజాలంతో మాట్లాడవలసి వస్తుంది, నేను ఆర్డినరీ ఎమ్మెల్యే కాదు ప్రపంచ దేశాల తిరిగిన మేధావి నేను సుమారు నూరు దేశాలు తిరిగాను 70 వేల మంది పిల్లలను టెస్ట్ టు బేబీ ద్వారా పుట్టించాను నేను నల్ల వాడిని చూశాను ఎర్ర వాడిని చూశాను పొట్టి వాడిని చూశాను గట్టివాడిని చూశాను మీ 90 ఎం.ఎల్ బ్యాచ్ ఎంత నేనెందుకు నీ దగ్గర చేయి కట్టుకొని కూర్చోవాలా నేను నీకు సలాం కొట్టాలా నా నియోజకవర్గంలో ఎక్కడ ఫ్రాడ్ జరగలేదు ఆధారాలుంటే చూపించు నాపై బురదజల్లే కార్యక్రమాలు ఆపండి ఇది ఎస్సీ నియోజకవర్గం ఎస్సీలను తక్కువగా చూడడం ఆపండి ఎస్సీలు మాత్రమే నీకు చులకన అయిపోయారా ఎస్సీలు అంటే చులకన అయిపోయారా ప్రతి ఎస్సీ కి దళిత ద్రోహి అవుతారు మీరు ఇది ఎస్సీ నియోజకవర్గం ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన నియోజకవర్గం.. అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు కృష్ణమూర్తి నాయుడు గుర్రప్ప నాయుడు సాఫ్ట్వేర్ బాలు తాసిల్దార్ ఎంపీడీవో మండల అధికారులు పాల్గొన్నారు.

## తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టండి.
### - ఎమ్మెల్యే ఆదిమూలం.
### అభివృద్ధి పనులను పరిశీలించిన తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య.



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిధిలోని సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య ను కోరారు. శనివారం సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, అధికారులతో కలసి పరిశీలించారు. పిచ్చాటూరు మండలం ఆరనియార్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న లైట్ హౌస్ పనులను, సత్యవేడు లోని ఎన్.టి.ఆర్. పార్కు, వా నెల్లూరు వద్ద గల లే అవుట్ ను, వరదయ్య పాలెం వద్ద కాజ్ వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం అయినా సత్యవేడు అభివృద్ధికి తుడా నుండి నిధులు వెచ్చించాలని కోరారు. ముఖ్యంగా ప్రజలకు ఎంతో ముఖ్యమైన వాటిని పూర్తి చేయాలని అన్నారు. ఎన్.టి.ఆర్. పార్కుల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వ్షాతావరణాన్ని కల్పించాలని అన్నారు. లే అవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదయ్య పాలెం ప్రజలకు ఇబ్బందిగా మారిన కాజ్ వే నిర్మాణానికి సహకరించాలని కోరారు. పార్కుల్లో వాకింగ్ టాక్ ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పరిశీలన నిధుల సర్దుబాటు బట్టి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. తుడా కు ఆదాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా సురుటు పల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే, ఉపాధ్యక్షులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి, సి.పి.ఓ. దేవి కుమారి, ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ ను నివారిద్దాం....
## పర్యావరణాన్ని కాపాడుదాం..
### ఎంపీడీవో శివశంకర్




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 15: అన్నమయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం జరిగే కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - దివస్ పేరుతో ఎంపీడీవో శివశంకర్ టిడిపి శ్రేణులు, పారి శుద్ధ కార్మికులు కలసి పంచాయతీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ గా వెళ్ళి కూడలిలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శివశంకర్ మాట్లాడుతూ పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజారోగ్యాన్ని కాపాడుకొంటూ అలాగే ప్లాస్టిక్ ని నిషేధిస్తూ పర్యావరణాన్ని పరి రక్షించుకోవాలని ఆయన సూచించారు. పగిలిపోయిన కుండలు, బిందెలు, ఎక్కడపడితే అక్కడ పడేయకుండా అందులో నీరు నిలువ చేర కుండా జాగ్రత్తలు వహించాలని ఆయన చెప్పారు, టెంకాయ చిప్పలు పగిలిన కుండలు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు వహించాలని చేతి పంపులు కుళాయిలు వద్ద నీరు నిల్వచేరకుండా చూడాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు దీని ద్వారానే వీటిల్లో దోమలు చేరి లార్వాను ఉత్పత్తి చేసి తద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని ఆయన అన్నారు.టిడిపి రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామూర్తి మాట్లాడుతూ ప్రజలు బాధ్యతగా వ్యవహరించి వ్యర్థాలు చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పంచాయతీ వాహనం వచ్చినప్పుడు వెయ్యాలని, పారిశుద్ధ్య పరిసరాల పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర,%జూా=ణ% లతీఫ్ ఖాన్, చాంద్ బాషా, సురేష్, పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, పురుషోత్తం రెడ్డి, బందార్ల పల్లె బాబు రెడ్డి, రహంతుల్లా పంచాయతీ, సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పంటను ....
## కాపాడుకోవడం ఎలా?
### ఉద్యాన పంటలపై నేడు అవగాహన సమావేశం



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: అన్నమయ్య జిల్లా పీలేరు అన్ని ప్రాంతా ల్లోనూ విస్తారంగా విరబూసిన మామిడి పూతను కాపాడు కోవాలని పీలేరు, ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. పూత,పిందె దశల్లో తీసుకో వలసిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవ గాహన కలిగించేందుకు ఆదివారం స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మామిడి కాయల నాణ్యత తగ్గకుండా వుండేందుకు ఫ్రూట్ కవర్ల వాడ కంపై కూడా ఒక రోజు శిక్షణ వుంటుం దని ఆయన చెప్పారు. పీలేరు కె.వి పల్లి,కలకడ మరియు ఇతర ప్రాంత రైతులు ఈ అవకా శాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అన్ని రకాల సందేహాల నివృత్తికి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు అందు బాటులో వుంటారని వివరించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా....
## పారిశుద్ధ్య కార్మికులు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామంలో శనివారం రోజు జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చెత్త క్లీన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో.....
## స్థానిక సర్పంచి బండి శశి ఆనంద్ రెడ్డి

వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బండి శశి ఆనంద్ రెడ్డి సెక్రటరీ ధనలక్ష్మి సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి సి ఈశ్వర్ రెడ్డి ఎస్ రాంప్రసాద్ రెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.



### స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో....

## ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు



చిత్తూరు, ఎక్స్ ప్రెస్, మార్చి 15: స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం..,చిత్తూరులోని గాంధీ కూడలిలో నిర్వహించిన చిత్తూరు నగర్ కార్పొరేషన్లో ప్లాస్టిక్ను నిషేధిద్దాం .. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, నగర మేయర్ కుమారి ఆముద, జిల్లా స్పెషల్ ఆఫీసర్ చక్రధర బాబు, చుడా చైర్మన్ కఠారి హేమలత , చిత్తూరు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరి, చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కోదండ యాదవ్, పోలీస్ అధి కారులు,నగర పాలక సంస్థ అధికారులు, ప్రజలు..ప్లాస్టిక్ను నిషేధించడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని పిలుపునిచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి కాటన్ సంచులను చిత్తూరు ప్రజలకు పంపిణీ చేసి, కాటన్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

## మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరము

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: సాయి మాతా సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం అనగా రేపు ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడును..ఈ వైద్య శిబిరం నందు కంటికి సంబంధించిన అన్ని సమస్యలకు పరీక్షల తోపాటు చికిత్సలు ఉచితంగా అందజేయ బడును అదేవిధంగా కంటిలో పొర ఉన్నవారికి శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా కంటిలో లెన్స్ ను అమర్చ బడును కావున కంటి రోగులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

## గ్రానైట్ వాహనాల సీజ్

### - జరిమానా విధింపు

శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: శాంతిపురం మండలంలో అక్రమంగాగ్రానైట్ తరలింపును అడ్డుకున్న రాళ్లబుదు గురు పోలీసులు.శాంతిపురం మండలంలో ఈనెల 05న కుప్పం రూరల్ సర్కిల్ సీఐ జె.మల్లేష్ యాదవ్,రాళ్ల బుదుగురు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఐ. నరేష్ నేతృత్వం లో పోలీసులు శాంతిపురం మండలంలో అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న నాలుగు లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల వివరాలను సంబంధిత శాఖల కు తెలియజేయడంతో, కింది విధంగా జరి మానాలు విధించ బడినవి:1. గనుల శాఖ: ?9,92,066/- 2. విక్రయ పన్ను శాఖ: ?3,00,000/- 3. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (%వీఎ×): ?%3,99,800/-మొత్తం జరిమానా మొత్తం: ?16,91,866/- ఎవరై నా గ్రానైట్ ను అక్రమముగా తరలిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని రాళ్ళ బుదు గురు పోలీసు వారు తెలియజేశారు.

## ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు

నెల్లూరు : ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు వీడుతోంది. గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ల తనిఖీలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు వైకల్యాన్ని బట్టి గరిష్టంగా రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారనే అభియోగాలపై ఆరోపణలు రావడంతో వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు పూర్తైన తనిఖీల్లో వేల సంఖ్యలో అక్రమార్కులు బయట పడ్డారు.వైకల్యం లేకున్నా అడ్డదారిలో ధృవీకరణ పత్రాలను సంపాదించి పెన్షన్లు పొందుతున్న వారి గుట్టు రట్టవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో వేలాదిమంది అక్రమార్కులు పొందుతున్నట్టు గుర్తించారు. రూ.6వేలు, రూ.15వేల పెన్షన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.రాష్ట్రంలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న 25వేల మందిలో 19వేల మందిని ఇప్పటికే సమగ్రంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగా 3వేల మందికి రూ.15వేల పెన్షన్లకు అనర్హులుగా గుర్తించారు. ప్రకాశం జిల్లాలో స్వల్ప వైకల్యం ఉన్న 300మందికి రూ.15వేల పెన్షన్లు చెల్లిస్తున్నారు. 19వేలమందిలో దాదాపు 10వేల మందికి రూ.6వేల పెన్షన్ పొందడానికి మాత్రమే వైకల్యాన్ని గుర్తించారు. గరిష్ట పెన్షన్ పొందుతున్న వారిలో ఇప్పటికే 24వేల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు.మరోవైపు రాష్ట్రంలో 7.96లక్షల మంది ప్రస్తుతం రూ.6వేల పెన్షన్ పొందుతున్నారు. వీరిలో2లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేసి లక్షన్నర మంది సమాచారాన్ని ఆన్లైన్ చేశారు. వారిలో స్వల్ప వైకల్యం, వైకల్యం లేకున్నా 40వేల మంది పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో వికలాంగుల పెన్షన్లలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేల చెల్లిస్తుండగా దివ్యాంగులకు సగటున దివ్యాంగులకు గరిష్టంగా రూ.15వేలు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులను పెన్షన్లలో చేర్చారు. పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ.3వేల కోట్లను ఖర్చు చేస్తోంది.మరోవైపు ఏపీలో ప్రతి నెలల దాదాపు 63లక్షల మందికి రకరకాల పెన్షన్లను చెల్లిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 90శాతం మందికి తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. రైస్ కార్డుల ప్రతిపాదికన ప్రతి కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో అడ్డదారిలో పెన్షన్లను దక్కించుకున్న వారి సంఖ్య లక్షల్లో ఉంది. రాజకీయ సిఫార్సులు, సిబ్బంది అవినీతితో అర్హత లేకున్నా పెన్షన్లను ఎడాపెడా ఇచ్చేశారు. అనర్హులను గుర్తించే విషయంలో రాజకీయ విమర్శలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.

## మరో సిక్స్ లైన్ హైవే

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్లో కొత్త నేషనల్ హైవేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేల పనువు వేగంగా సాగుతున్నాయి. కొన్ని హైవేల పనులు ముగింపు దశకు చేరాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు కీలమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. ఈ హైవే విశాఖ - రాయపూర్ మధ్య ఆరు వరుసలగా ఎకనామిక్ కారిడార్ ఎక్స్ప్రెస్ హైవే 130 సీడీగా నిర్మాణం అవుతోంది. రూ.20 వేల కోట్లతో ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో.. ఎలాంటి అడ్డంకులు లేకుండా దూరాభారాన్ని తగ్గించేందుకు కేంద్రం ఈ హైవే నిర్మాణ పనులు చేపట్టింది.

### స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న .....

## ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 15: కుప్పం మున్సిపాలిటీలో టి బి రోడ్డు ఉర్దూ స్కూల్ నందు ప్లాస్టిక్ను నిషేధిద్దాం .. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం, కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజకుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, గోపీనాథ్ సత్యేంద్ర శేఖర్,వెంకటేష్,కన్నన్, అప్పు ముఖేష్,అన్సర్ భాష,మంజునాథ్, ఆర్ఆర్ రవి, లోకేష్ , ఆర్ముగం,మున్సిపల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియ కౌన్సిలర్లు.ప్లాస్టిక్ను నిషేధించడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని స్థానిక నాయకులు నాయకులు మరియు అధికారులతో కలిసి కాటన్ సంచులను కుప్పం మున్సిపాలిటీ లో టి బి రోడ్డు ఉర్దూస్కూల్ పిల్లలకు పంపిణీ చేసి, కాటన్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించిన ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం .

## పాకాల మండలంలో పర్యటించిన ఎంపీ ఎమ్మెల్యేలు

### శ్రీవల్లి దేవసేన ఆలయ రహదారి అభివృద్ధి పనులు పరిశీలించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల పరిధిలోని ఊట్లవారిపల్లిలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న రహదారి,పలు అభివృద్ధి పనులను శని వారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు.., చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఎమ్మెల్యే పులివర్తి నాని కి కుటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆలయ అధికారులు, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్యే శ్వర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి,పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ రోడ్డును సుమారు 50 అడుగుల వెడల్పుతో 0.5కి లోమీటర్లు రోడ్డును 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.కొత్తకోటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

పూతలపట్టు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 15: రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు శనివారం పూతలపట్టు నియోజకవర్గం,పి కొత్తకోట లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టి ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధానకార్యదర్శి కోదండ యాదవ్ పాల్గొన్నారు.అంతకు ముందు పి కొత్తకోటకు చేరుకున్న చిత్తూరుపార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు, పూతలపట్టు ఎమ్మెల్యే కిరికిరి మురళీ మోహన్ కూటమి నాయకులతో కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశాన్ని ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, తమ ఆరోగ్య పరిరక్షణకు బాటలు వేసుకోవాలని సూచిం చారు. కోటమినేత్రత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆసియా సాధనకు ప్రజలంతా సహకరించాలని స్వర్ణాంధ్ర,



స్వచ్ఛాంధ్ర దిశగా ముందుకు సాగాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో.....

## స్నాతకోత్సవం 2024 ఘనంగా నిర్వహణ





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 15: కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో స్నాత కోత్సవం 2024 ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో 300 మంది పైగా విద్యార్థు లు తమ విద్యా జీవితంలో మరో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకున్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన,డా. దిల్లీబాబు విజయకుమార్,శాస్త్రవేత్త,డి ఆర్ డి ఓ, భారత ప్రభుత్వ సంస్థ, బెంగళూరు, ప్రేరణాత్మక ప్రసంగాన్ని అందిస్తూ, విద్యార్థు లను విశిష్టత సాధించేందుకు, తమ రంగా ల్లో సానుకూల ప్రభావాన్ని చూపేందుకు ప్రోత్సహించారు.జీవితంలో ఈ డిగ్రీ పట్టా పొందడం ఒక గొప్ప మైలురాయిగా అభి వర్ణించారు.ఈ రోజుని ప్రత్యేకంగా గుర్తుం చు కోవాలనీ కోరారు.ఆవిష్కరణ (ఇన్నో వేషన్), స్థిరత (సస్టెయినబిలిటీ) ఈ ప్రస్తుత యుగంలో విజయానికి మూల సూత్రాలు అని డా. దిల్లీబాబు విజయ కుమార్ అన్నారు. గొప్ప కలలు కనేందుకు వెనుకాడకండి అనే నినాదాన్ని అంది




పుచ్చుకోవాలనీ పట్టభద్రులను కోరారు. సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగండి. చిన్న ఆలోచనలను పెద్ద ప్రభంజ నాలుగా మార్చే అవకాశం ఇప్పుడు మీ ముందుంది అని అన్నారు. స్టార్టప్ ఎకోసి స్టమ్లో విప్లవాత్మక మార్పులకు సమయం సిద్ధంగా ఉంది.మీ ప్రత్యేకమైన దృక్పథాలు, నైపుణ్యాలు నిజమైన ప్రభావం చూపగల వనీ కోరారు.ఈ వేడుకలో సంస్థ వ్యవ స్థాప కులు మరియు చైర్మన్ బి.సి. నాగరాజ్, వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్,ప్రిన్సిపాల్ డా.సుధాకర్ బాబు,వైస్ నీ ప్రిన్సిపాల్ డా.ఎస్ భాస్క రన్,విభాగ అధిపతులు,విద్యార్థిని విద్యా ర్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనిపించని ఆర్కే...



గుంటూరు, : మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గత కొద్ది రోజులుగా యాక్టివ్ గా కనిపించడం లేదు. ఆయన కొన్ని నెలల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. పూర్తిగా వ్యవసాయానికే పరిమితం అయినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన సైలెంట్ అయినట్లు తెలిసింది. మంగళగిరి నియోజకవర్గంలోనూ ఆయన కార్యకర్తలను కలవడం లేదు. చంద్రబాబు నాయుడుపై న్యాయస్థానాలకు వెళ్లడంతో పాటు అనేక కేసులు వేయడంతో తనకు ఈ పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భావించి ఆళ్ల రామకృష్ణారెడ్డి మౌనాన్నే ఆశ్రయించినట్లు కనపడుతుంది. వైసీపీ అధినేత జగన ను వచ్చి కలిసిన సందర్భం కూడా లేకపోవడం విశేషం.ఆళ్ల రామకృష్ణారెడ్డి వరసగా రెండుసార్లు మంగళగిరి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి గెలిచారు. 2019 ఎన్నికల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై విజయం సాధించారు. అయితే మంత్రివర్గంలో వైఎస్ జగన్ కు ఆయన చోటు కల్పించలేదు. ఎన్నికల ప్రచారంలో నాడు మంత్రి పదవి ఇస్తామనని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని వదిలేశారు. మంత్రి పదవిదక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కన పెట్టి మంగళగిరి టిక్కెట్ ను చిరంజీవికి ఇచ్చారు. దీంతో ఆళ్ల రామకృష్ణారెడ్డి తన ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. జగన్ ను కూడా నాడు కలిసేందుకు ఇష్టపడలేదు.ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్గా నియమితులు కావడంతో ఆమె వెంట నడవాలని భావించి కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. కానీ తర్వాత మళ్లీ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి తిరిగి వైసీపీ లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు జగన్ కూడా ఆళ్ల రామకృష్ణారెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తరుపునే కాకుండా, పార్టీ విషయాలపై బలమైన గొంతుకగా ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో మంగళగిరి నుంచి నారా లోకేశ్ విజయం సాధించడంతో పాటు వరసగా వైసీపీ నేతలపై కేసులు నమోదవుతుండటంతో ఆయన కొంత డైలమాలో పడినట్లు సమాచారం.వైసీపీలో మరొక చర్చ జరుగుతుంది. ఆయనకు మంగళగిరి సీటు కాకుండా ఈసారి సత్తెనపల్లి సీటును ఇచ్చేందుకు జగన్ సిద్ధమయినట్లు వార్తలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరిని వదిలి పెట్టి వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది. తాను ఓటమి చెందిన మంగళగిరి నుంచే మళ్లీ పోటీ చేయాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి భావిస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆ రకమైన హామీ జగన్ నుంచి లభిస్తే తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారట. అయితే జగన్ దీనిపై ఇంత వరకూ క్లారిటీ ఇవ్వకపోవడంతోనే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారని చెబుతున్నారు.

## ఖజానా నిల్?

## బిల్లులు ఫుల్?

విజయవాడ : ఆంధ్రప్రదేశ్లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు.సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్సీల నిర్మాణం, తాగునీటి పైప్లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు.గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు.బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళ్లుగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది.ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని,ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036